# ఘనంగా బతుకమ్మ సంబురాలు

భైంసా, అక్టోబర్ 12 : భైంసాలో నారాయణ, వికాస్, వాసవి, వేదం, గౌతమి, శ్రీ సరస్వతి శిశు మందిర్ కిసాన్ గల్లీ పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. వాసవి కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రసాద్, వేదం పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీ సరస్వతి శిశు మందిర్ కిసాన్ గల్లీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భోజన్న, వికాస్ పాఠశాల ప్రిన్సిపాల్ రఘునాథ్ చారి, నారాయణ పాఠశాల డీజీఎం కరుణాకర్, గౌతమి పాఠశాల ప్రిన్సిపాల్ రవి, తదితరులు పాల్గొన్నారు.



కుంటాల : బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

**భైంసా మండలంలో..**

భైంసాటౌన్, అక్టోబర్ 12 : మండలంలోని దేగాం జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి పాఠశాల క్రీడా మైదానంలో బతుకమ్మను ఉంచి పాటలతో ఆడి పాడారు. కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆట, పాటల అనంతరం సమీప చెరువులో నిమజ్జనం చేశారు. బాలికలు సాంప్రదాయ దుస్తులను ధరించి వేడుకలను నిర్వహించారు.



భైంసాటౌన్ :దేగాం జడ్పీ స్కూల్‌లో కోలాటం ఆడుతున్న బాలికలు

**కుంటాలలో..**

కుంటాల, అక్టోబర్ 12: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, శాంతినికేతన్, సృజన విద్యానిలయం, వాసవిలో ముందస్తు బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పెంచికల్‌పాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన బతుకమ్మ సంబురాల్లో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఎంపీవో రహీం పాల్గొన్నారు. ఈబతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదర్శ ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఎల్లన్న, కే. గంగన్న, డీ. సంతోష్, జానకీరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

**తానూర్‌లో..**

తానూర్, అక్టోబర్ 12 : మండల కేంద్రంలోని వాగ్దేవి, హిప్నెల్లి ఆర్యభట్ట పాఠశాలలో గురువారం బతుకమ్మ వేడుకలను చిన్నారులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో కోలాటం ఆడుతూ బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాగ్దేవి పాఠశాల హెచ్ఎం ఆరవింద్‌రెడ్డి బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. వాగ్దేవి పాఠశాల డైరెక్టర్ అవినాశ్, ఆర్యభట్ట పాఠశాల హెచ్ఎం హన్మండ్లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాసర : కౌఠలో బతుకమ్మ పండుగ జరుపుకుంటున్న విద్యార్థులు

**బాసరలో..**

బాసర, అక్టోబరు 12 : మండలంలోని కౌఠ ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చారు. అనంతరం బతుకమ్మలను ఒక చోట ఉంచి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం టీ రాజన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



భైంసా : పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు

**ముథోల్‌లో..**

ముథోల్, అక్టోబర్ 12 : మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలను విద్యార్థినులు ఘనంగా జరుపుకున్నారు. ముథోల్‌లోని అక్షర, రబీంద్ర, లిటిల్‌ఫ్లవర్ పాఠశాలల్లో విద్యార్థులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. విద్యార్థినులు కోలాటమాడారు. పాఠశాలల ప్రిన్సిపాళ్లు సుభాష్, రాజేందర్, సాయినాథ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

# ఆర్జీయూకేటీ విద్యార్థులతో ముఖాముఖి

బాసర, అక్టోబరు 12 : ఆర్జీయూకేటీ బాసరలో గురువారం ఇన్నోవేటెడ్ ఈ సెల్ ఆధ్వర్యంలో వీసీ వెంకటరమణ ఆదేశాల మేరకు ఐఐటీ హైదరాబాద్ సలహాదారులు డా. వెంకట్ మట్టెల, శ్రీధర్ 25 మంది వ్యవస్థాపక ఆసక్తిగల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి కమ్యూనికేషన్, మెరుగైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. సాంకే తిక విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకో వడానికి కష్టపడి పని చేయడమే కాకుండా ఉన్నత మైన కలలు కనాలని పేర్కొన్నారు. వాటిని నెరవేర్చుకునేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. ఇన్ఫోసిస్ మెంటర్ నారాయణ, ఫౌండేషన్ చైర్మన్ సుధామూర్తి నుంచి తప్పనిసరిగా పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సెల్ కన్వీనర్ రాకేశ్‌రెడ్డి, విద్యార్థిని వైష్ణవి, ఇంజినీరింగ్ విద్యార్థులు ఉన్నారు.

# ముమ్మరంగా పోలీసుల తనిఖీలు



భైంసా : తనిఖీలు చేస్తున్న పోలీసులు

భైంసా, అక్టోబర్ 12 : ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో భైంసాలోని బస్టాండ్, మున్సిపల్ కార్యాలయం వద్ద, పలు ప్రధాన చౌరస్తాలో రోడ్లపై వెళ్తున్న కార్లను పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో పట్టణ సీఐ ఎల్. శీను, ఎస్ఐలు పూర్ణేశ్వర్, గౌస్ ఉన్నారు.

**తానూర్‌లో..**

తానూర్, అక్టోబర్ 12 : పలు గ్రామాలతో పాటు ఉబెల్‌తరోడ చెక్‌పోస్టు వద్ద గురువారం ఎస్ఐ లోకం సందీప్, పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున నిబంధనలకు మించి నగదుతో ప్రయాణించడం నేరమవుతుందని పేర్కొన్నారు. ప్రజలు నిబంధనలు విస్మరించకుండా సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనల విషయం లో అన్ని పార్టీలు సమయస్ఫూర్తితో నడుచుకోవా లని సూచించారు.



తానూర్ : తనిఖీలు చేస్తున్న పోలీసులు



పాల్గొన్న విద్యార్థులు

# ప్రతి ఒక్కరూ దృష్టి లోపాలను పరీక్షించుకోవాలి




మాట్లాడుతున్న ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సిబ్బంది

భైంసా, అక్టోబర్, 12 : ప్రతి ఒక్కరూ తమ దృష్టి లోపాలను పరీక్షించుకోవాలని ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ కోఆర్డినేటర్ సాయ న్న అన్నారు. గురువారం భైంసాలోని గురు కృపా వొకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కంటి వ్యాధులపై అవగాహన కల్పించి అంధత్వ రహిత సమాజాన్ని నెలకొల్పాలన్నారు. అనంతరం కంటి జబ్బులు, వాటిని గుర్తుపట్టే విధానాలు, చికిత్స పద్ధతులను విద్యార్థులకు వివరించారు. గురు కృపా వొకేషనల్ కళాశాల డైరెక్టర్ రామకృష్ణ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్, ఓం ప్రకాశ్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.